జిల్లా జైలును సందర్శించిన న్యాయమూర్తి

కంది, మే 24, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన కందిలో గల జిల్లా జైలును బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జె హన్మంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్ శశిధర్‌రెడ్డి సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జైలును సందర్శించినట్లు హనుమంతరావు పేర్కొన్నారు. జైలు అధికారులతో కలిసి జైలును పరిశీలించి, ఖైదీలకు ఏ విధమైన న్యాయ సహాయం కావాలో అడిగితెలుసుకున్నామన్నారు. ఖైదీలకు కావాల్సిన సదుపాయలు, భోజనం, ఇతర వసతులు ఎలా ఉన్నాయని ఖైదీలను అడిగి తెలుసుకున్నామన్నారు. ఖైదీలకు వడ్డిస్తున్న భోజనం భుజించామన్నారు. జైలు పరిసరాలను, వంట గది ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించామన్నారు. కార్యక్రమంలో జైలు సూపరిండెంట్ భరత్, డిప్యూటీ జైలర్లు, జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

కంది, మే 24, ప్రభాతవార్త: పొలం వద్ద విద్యుత్ వైర్లను సరిచేస్తుండగా షాక్ తగిలి రైతు మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి జరిగింది. ఇంద్రకరణ్ ఎఎస్ఐ రాములు కథనం ప్రకారం... మండలంలోని కలివేముల గ్రామానికి చెందిన బక్కి శ్రీనివాస్(35) కౌలుకు భూమి తీసుకుని వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడన్నారు. సాగు చేస్తున్న వరి పంట కోతకు రావడంతో యంత్రం సహాయంతో కోత కోయిస్తుండగా అటుగాగల 33/11 విద్యుత్ వైర్లు ఎక్కడ తగులుతాయో అని ముందస్తుగా వైర్లను సరిచేసే క్రమంలో వైర్లు తగలడంతో షాక్ కొట్టిందన్నారు. దీంతో అక్కడేవున్న సోదరుడు బక్కి మొగులయ్య, కుమారుడు బక్కి ప్రవీణ్ శ్రీనివాస్‌ను సంగారెడ్డి పట్టణ శివారులోని శ్రీ బాలాజీ ఆసుపత్రికి తరలించారన్నారు. శ్రీబాలాజీలో ప్రథమ చికిత్స అందించి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్సకోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో శ్రీనివాస్ తిరిగిరాని లోకాలకు చేరిపోయాడన్నారు. మృతుడు శ్రీనివాస్ భార్య బక్కి మాధవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై రాములు వివరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

పాఠశాలలు పునఃప్రారంభం అయ్యేలోగా
'మన ఊరు మన బడి పనులు' పూర్తిచేయాలి
జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :
దుబ్బాక నియోజకవర్గంలో మన ఊరు మన బడి పథకం కింద పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని పాఠశాలలు పునః ప్రారంభం అయ్యేలోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ అధికారులను, కాంట్రాక్టు ఏజెన్సీలను ఆదేశించారు. 'మన ఊరు మన బడి' కింద కేటాయించిన పాఠశాలల హెచ్ఎంలు, ఎస్ఎంసి చైర్మనర్లు, ఎంఈవోలు, ఎంపిడిఓలు, ఎపిఓలు, ఇంజనీరింగ్ అధికారులు ప్రజాప్రతినిధులతో జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్‌తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. దుబ్బాక నియోజకవర్గంలో మన ఊరు మన బడి పథకం పనులు అలస్యంగా జరుగుతున్నాయని అసహనం వ్యక్తం చేశారు. పనుల్లో నాణ్యత లోపించకుండా వేగంగా పూర్తి చేయాలన్నారు. ఎంపిడిఓలు, ఎంపిఓలు ఈజీఎస్ పనులపై పర్యవేక్షణ చేయలన్నారు. దౌల్తాబాద్, దుబ్బాకలో పనుల్లో వేగం పెంచాలన్నారు. మళ్లీ సమావేశంలోగా పనుల్లో వేగం పెంచి పూర్తి చేయాలన్నారు. ఈజీఎస్ పనుల జనరేట్ చేసిన ఎస్టిమేట్ వివరాలను అందించాలని డిఆర్డీఏ పిడి చంద్రమోహన్‌రెడ్డి సూచించారు. కార్యక్రమంలో డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయాల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం

ఒప్పందానికి సంబంధించిన ఫైల్స్ చూపుతున్న దృశ్యం

ములుగు, మే 24 (ప్రభాతవార్త): శ్రీకొండా లక్ష్మణ్ రాష్ట్ర ఉద్యానవన విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌కు చెందిన మల్లారెడ్డి విశ్వవిద్యాలయం మధ్య అకాడమిక్ మరియు అనుబంధ రంగాలలో పరస్పర సహకారం కోసం అవగాహన ఒప్పందం ప్రధాన కార్యాలయంలో బుధవారం కుదిరిందని ఉద్యానవన విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ నీరజ ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ ఒప్పందం ద్వారా రెండు సంస్థలు సంయుక్తంగా సెమినార్లు, శిక్షణ కార్యక్రమాలు, సమావేశాలలో పాల్గొంటూ తాజా శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానాలను పంచుకుంటూ ఉమ్మడి కార్యక్రమాలను నిర్వహించుకోనున్నట్లు ఆమె తెలిపారు. సాధించిన ఫలితాల వినియోగానికి షరతులు నిర్దిష్ట సందర్శన కోసం ఒప్పందం చేసుకొని ఉద్యానవన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ భగవాన్, మల్లారెడ్డి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.ఆంజనేయులు సమక్షంలో సంతకాలు చేసి ఒప్పందం చేసుకోవడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ బృందం డాక్టర్ కిరణ్‌కుమార్, డాక్టర్ నటరాజన్ శ్రీనివాసన్, డాక్టర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ బయలుదేరిన ఫుట్‌బాల్, అర్చరీ క్రీడాకారులు

రామాయంపేట, మే 24, ప్రభాతవార్త :

ఢిల్లీ బయలుదేరి వెళ్తున్న క్రీడాకారులు

8వ జాతీయ ఆటల పోటీల్లో భాగంగా ఎస్‌బికేఎఫ్ సంయుక్త భారతీయ ఖేల్ ఫౌండేషన్, ఇందుశ్రీ ఆర్గనైజేషన్, ఐఎస్‌వో సహకారంతో ఢిల్లీలో జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న ఆటల పోటీలలో భాగంగా అండర్ 15 ఫుట్బాల్ జట్టుకు 15 మంది క్రీడాకారులు మరియు అర్చరీ విభాగం నుండి నలుగురు బాలురు యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో రామాయంపేట నుండి ఢిల్లీ బయలుదేరి వెళ్లిడం జరిగింది. ఈ సందర్భంగా యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మరియు కోచ్ బొంతల సత్యనారాయణ మాట్లాడుతూ జాతీయస్థాయిలో ఆటల పోటీలకు వెళ్తున్న బాలురకు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సహకారంతో టికెట్లు అందించడం జరిగిందని, స్థానిక మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ సహకారంతో ఆటల పోటీలకు వెళ్లడం జరుగుతుందని ఈపోటీలలో పాల్గొన్న విద్యార్థులకు జాతీయస్థాయిలో సర్టిఫికెట్ అందజేస్తారని తెలిపారు. తెలంగాణలోని మెదక్ జిల్లా నుండి వెళ్తున్న జట్లు ఆటల పోటీలో పాల్గొని, ఉత్తమ ప్రతిభ కనబరిచి తద్వారా మెదక్ జిల్లా కీర్తిని జాతీయ స్థాయిలో ఇనుమడింప చేస్తామని కోచ్ సత్యనారాయణ అన్నారు.
ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వసతులు కరువు

కళాశాలలో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి

సిపిఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు

నర్సాపూర్, మే 24, ప్రభాతవార్త: మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో గల నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వసతులు కరువవుడంతో విధ్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నందున వెంటనే విధ్యార్థులకు అన్ని సౌకర్యాలు, వసతులు కల్పించాలని సిపిఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ డిగ్రీ కళాశాలలో కనీస సౌకర్యాలు లేక విధ్యార్థులు సతమత మవుతున్నారని అన్నారు. విధ్యార్థులకు సరిపోను గదులులేవు, వేసవీ కాలంలో కనీసం తాగడానికి మంచి నీరు కూడ ఏర్పాటు చేయడం లేదన్నారు. ఈ కళాశాలలో విధ్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వహిస్తున్నాడని అన్నారు. ఒక డిగ్రీ కాకుండా వివిద రకాల అనేక పరీక్షలు రాయడానికి కేంద్రంగా ఉన్న ఈ కళాశాలలో సౌకర్యాలు కల్పించక పోవడం సరైందికాదని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా వెంటనే విధ్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించకుంటే విధ్యార్థులతో పోరాటాలు చేస్తామని నాగరాజు హెచ్చరించారు..

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేశాం

మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా

మెదక్ అర్బన్, మే 24 ప్రభాతవార్త:
జిల్లా యంత్రాంగాన్ని యావత్తు అప్రమత్తం చేసి కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేశామని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. బుధవారం సచివాలయం నుండి పౌర సరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్, పౌర సరఫరాల కమీషనర్‌తో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణతో పాటు అటు భారత ఆహార సంస్థకు ఈ నెలాఖరు వరకు ఉనన గడువులోగా పెండింగ్ సీఎంఆర్ రైస్‌ను తరలిస్తూ రెండు ఏక కాలంలో చేస్తుండడం వల్ల కాస్త జాప్యం అవుతున్నా గత రబీ సీజన్‌తో పోలిస్తే ఈ రబీలో 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం అధికంగా సేకరించాలని మంత్రికి తెలిపారు. జిల్లా యంత్రాంగాన్ని యావత్తు అప్రమత్తంచేసి కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేశామని, ఇప్పటివరకు జిల్లాలో ఒక లక్షా 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్య అన్‌లోడ్ చేసి భద్రపరిచామని అన్నారు. రైస్‌మిల్లులే కాకుండా అన్ని ప్రైవేట్ గోదాముల్లో ధాన్యం భద్రపరుస్తున్నామని, స్థలభావం వల్ల ఓపెన్ స్లేస్‌లో కూడా ధాన్యం స్టోర్ చేసి టార్పాలిన్‌లు కప్పుతున్నామని అన్నారు. గత సీజన్‌లో 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం గద్వాల జిల్లాకు తరలించగా, ఈ సీజన్‌లో ఇక్కడు తీసుకుంటుండం వల్ల స్థలాభావ సమస్య ఏర్పడుతుందని అన్నారు. సంగారెడ్డి జిల్లాకు 10 వేల మెట్రిక్ టన్నులు తరలించుటకు అనుమతి వచ్చిందని, మరో 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కూడా తరలించి గోదాముల్లో భద్రపరుచుటకు అనుమతించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. మండల ప్రత్యేకాధికారులు, ఆర్డీవోలు, తహశీల్దార్లు అందరూ నిరంతరం అప్రమత్తంగా ఉంటూ గన్నీ సంచులు, లారీల కొరత రాకుండా చేస్తున్నారని, ఎక్కడైనా ఇబ్బందైతే వెంటనే అందరూ రెవిన్యూ, పోలీస్, రవాణాశాఖ అధికారుల బృందం లారీలను ఏర్పాటు చేస్తుందని అన్నారు. ధాన్యం సేకరణవరకు అదనంగా మోటార్ వెహికిల్స్ ఇన్స్ పెక్టర్‌ను ఇస్తూ మరో వంద లారీలు ఏర్పాటు చేయవలసిందిగా మంత్రికి విన్నవించారు. తూకంలో గానీ, రవాణాలో గానీ ఇబ్బందులైతే కలెక్టర్‌రేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు చేస్తే వెంటనే పరిష్కరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ పక్షం రోజులు జిల్లా అధికారులందరూ అప్రమత్తంగా ఉంది ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్రతి రోజు కొనుగోళ్లు ఆగకుండా రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి సమస్య రాకుండా ఆదేశించామన్నారు. ధాన్యం ప్రక్రియ సజావుగా జరిగేలా అదనపు కలెక్టర్ పర్యవేక్షిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రమేష్, ఆర్డీవో శ్రీనివాస్, డీఎస్‌వో శ్రీనివాస్, ఆర్డీవో సాయిరాం, జిల్లా సహకార అధికారి కరుణ తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ రాజర్షిషా

దక్షిణ భారతదేశ ధాన్యాగారంగా 'తెలంగాణ'

మంత్రి తన్నీరు హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి/
చిన్నకోడూరు, మే 24, ప్రభాతవార్త :
సిఎం కెసిఆర్ నాయకత్వంలో దక్షిణ భారతదేశ ధాన్యగారంగా తెలంగాణ మారిందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరులో బుధవారం నూతన పోచమ్మ దేవాలయ విగ్రహప్రతిష్ట ఉత్సవంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ నాభిశిల బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఆయన పాల్గొని పూజలు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని బిఆర్ఎస్ సర్కారు హయాంలో గ్రామాల అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. ఎన్నో దశాబ్దాల కల పుల్లూరు గ్రామంలో బొడ్రాయి, పోచమ్మ దేవాలయం కల నిజమైందన్నారు. గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకున్నామన్నారు. వారంరోజుల్లో రూ.2 కోట్లతో గ్రామ ఎస్సీ కాలనీ నుంచి రామంచ వెళ్లే రహదారి పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, ఎంపిపి శ్రీదేవి చందర్‌రావు, జడ్పీటిసి శ్రీహరిగౌడ్, సర్పంచ్ నరేష్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.


ఎల్లమ్మదేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న హరీష్‌రావు

చిన్నకోడూరులో...
మండల పరిధిలోని చంద్లాపూర్ గ్రామస్తుల త్యాగం వెలకట్టలేనిదని మంత్రి హరీష్‌రావు అన్నారు. చంద్లాపూర్‌లో శ్రీరేణుకా ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణోత్సవంలో మంత్రి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎల్లమ్మతల్లి దయతో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు. ఆయన వెంట ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు రాధాకృష్ణశర్మ, కాముని శ్రీనివాస్, ములకల కనకరాజు, సురగోని చంద్రకళ రవిగౌడ్, కాసర్ల దుర్గారెడ్డి, వెంకటరెడ్డి, చంద్రమౌళి, రాచకొండ బిక్షపతి, లింగం పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది
నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని మంత్రి హరీష్‌రావు అన్నారు. నారాయణరావుపేట మండలం మాటిండ్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుంచెం రామస్వామి ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందగా బుధవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో రూ.2 లక్షల పార్టీ బీమా చెక్కును అందజేశారు. అలాగే చిన్నకోడూరు మండలం మాచాపూర్ గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త మహేందర్‌రెడ్డి ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందగా బాధిత కుటుంబీకులకు రూ.2 లక్షల బీమా చెక్కును అందించారు. అనంతరం అయన మాట్లాడుతూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 47 మంది కార్యకర్తల కుటుంబాలకు రూ.94 లక్షల చెక్కులను పార్టీ బీమా కింద అందజేయడం జరిగిందన్నారు. కార్యకర్తలకు, కుటుంబాలకు పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు ఒగ్గు బాలక్రిష్ణ యాదవ్, కాముని శ్రీనివాస్, గాజుల బాబు, అంజనేయులు, ఎల్లం, కొండం రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్పి సీఈవో రమేష్

పంచాయతీ కార్యదర్శులతో జడ్పి సీఈవో సమీక్ష

హుస్నాబాద్, మే 24, ప్రభాతవార్త: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులతో సిద్దిపేట జడ్పి సీఈవో రమేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలో కార్మికుల పెంపుదల, తడి పొడి చెత్తను వేరుగా సేకరించడం, డంపింగ్‌యార్డుల సక్రమ నిర్వహణ, ఇంకుడు గుంతల నిర్మాణంతో పాటు తదితర అంశాలపై వారికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కుమారస్వామి పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

మెదక్ అర్బన్, మే 24 ప్రభాతవార్త: మెదక్ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టలు జరిగిన 22 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వామివారి మూలమూర్తులందరికీ బుధవారం ఉదయం పుట్ట తేనెతో మహాభిషేకం నిర్వహించారు. అనంతరం అలంకారము, హరతి దర్శనం జరిగింది. తరువాత 22వ వార్షికోత్సవంలో భాగంగా కీర్తి శేషులు బ్రహ్మశ్రీ అష్టకాల నరసింహరామశర్మ దివ్య ఆశీస్సులతో బ్రహ్మశ్రీ టిపి. హరిదాస్ గురుస్వామి సంపూర్ణమైన ఆశీస్సులతో పూజాకార్యక్రమాలు దిగ్విజయంగంగా పూర్తయినట్లు తెలిపారు. ఇందులో భాగంగా గణపతి, గౌరీ పూజలు, కంకణ ధారణ, పుణ్యహవచనం, నవగ్రహ మంటపము, మోగిని వాస్తు ఆవాహిత దేవత పూజలు, గణపతి, సుబ్రహ్మణ్య, ఆంజనేయ, శివ, నవగ్రహ శ్రీధర్మ శాస్త్ర అష్టోత్తర శత నామ పూజలతోపాటు ఆవాహిత దేవత హవనములు, మూలమంనరత హవనములు, జయాధులు, పూర్ణాహుతి దిగ్విజయంగా పూర్తయినట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో బ్రహ్మశ్రీ కాసుల ఆదిత్య వర్దన్ శర్మ, ఈశ్వరపురం వేద పండితులు వైద్య రాజు పంతులు, వైద్య శ్రీను పంతులు, అంకుష్ శర్మల ఆధ్వర్యంలో దిగ్విజయంగా పూర్తి చేసి భక్తులకు ఆశీర్వచనాలు ఇచ్చారు.

రాష్ట్రావతరణ దశాబ్ధి ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలి

మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా

మెదక్ అర్బన్, మే 24 ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ధి ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా అంగరంగ వైభవోపేతంగా నిర్వహించేలా చక్కటి కార్యాచరణతో సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి వచ్చే జూన్ నాటికి తొమ్మిదేండ్లు పూర్తి చేసుకొని 10వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 21 రోజుల పాటు పండుగ వాతావరణంలో రోజు ఒక కార్యక్రమం చొప్పున జూన్ 2 నుండి 23 వరకు వివిధ శాఖల ద్వారా పలు కార్యక్రమాలు చేపట్టుటకు షెడ్యూల్ ప్రకటించిందని అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్‌లతో కలిసి ఆయా శాఖలు చేపట్టవలసిన కార్యక్రమాలపై తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దశాబ్ధి ఉత్సవాల్లో ఆయా శాఖలు 2 జూన్ 2014 నుండి నేటి వరకు చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన ప్రగతి, లబ్ధిదారుల వివరాలు, చేసిన ఖర్చుతో పాటు గ్రామ, నియోజకవర్గ, మున్సిపాలిటీ స్థాయిలో ఎక్కడ కార్యక్రమాలు నిర్వహిస్తారో కార్యాచరణ నివేదిక అందజేయవలసిందిగా సూచించారు. నాడు-నేడు పేర అప్పటి పరిస్థితి-నేటి ప్రగతి ద్వారా మార్పు స్పష్టంగా తెలిపే ప్లెక్సీలు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా కరపత్రం, పుస్తకాలు ముద్రించి తమ కార్యక్రమంరోజు పంపిణీ చేయాలని అన్నారు. సమగ్ర సమాచారం తమ క్రింది స్థాయి అధికారులకు తెలిసేలా ఉండాలన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల విజయగాథలు, అభిప్రాయాలను నలుగురికి తెలపాలని అన్నారు. తమ కార్యక్రమాల రోజు ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులను ఆహ్వానించాలని, చక్కటి ఫ్లవర్ డెకరేషన్‌తో పాటు లైటింగ్ ఏర్పాటు చేయాలని, 21రోజులు సహపంక్తి భోజనం ఏర్పాటు చేయాలని సూచించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు సమన్వయంతో పని చేయాలని, సంబంధిత ఆర్డీవోలు 21 రోజుల పాటు నిర్వహించే కార్యనరకమాలను సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా జూన్ 2న అవతరణోత్సవ వేడుకలు, 3న తెలంగాణ రైతు దినోత్సవం, 4న సురక్షా దినోత్సవం, 5న విద్యుత్ విజయోత్సవం, 6న పారిశ్రామిక ప్రగతి ఉత్సవం, 7న సాగునీటి దినోత్సవం, 8న ఊరూరా చెరువుల పండుగ, 9న సంక్షేమ సంబరాలు, 10న సుపరిపాలన దినోత్సవం, 11న సాహిత్య దినోత్సవం, 12న తెలంగాణ రన్, 13న మహిళా సంక్షేమం, 14న వైద్య ఆరోగ్యం, 15న పల్లె ప్రగతి, 16న పట్టణ ప్రగతి, 17న గిరిజనోత్సవం, 18న మంచినీళ్ల పండుగ, 19న హరితోత్సవం, 20న విద్య, 21న ఆధ్యాత్మిక దినోత్సవం, చివరగా జూన్ 22న అమరుల సంస్మరణ కార్యక్రమాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు వెంకట శైలేష్, శ్రీనివాస్, డీఎస్పీ సైదులు, రాధాకిషన్, రాజిరెడ్డి, కృష్ణమూర్తి, సాయిబాబా, వసంహ నాయక్, ఖాసీం, చిన సాయిలు, కమలాకర్, జయరాజ్, చందునాయక్, జానకిరామ్‌సాగర్, రజాక్, ఆశా కుమారి, కరుణ, ఇందిరా, రజిని తదితర అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న హరీష్‌రావు తదితరులు

పిల్లల శారీరక ధృడత్వంపై శ్రద్ధచూపాలి
మంత్రి తన్నీరు హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :
పిల్లల తల్లిదండ్రులు చదువుపై ఎంతో శ్రద్ధ చూపుతారో అలాగే పిల్లల శారీరక ధృడత్వంపై అంతే శ్రద్ధ చూపాలని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో మూడు రోజుల పాటు నిర్వహించిన సిఎం కప్ జిల్లా స్థాయి క్రీడ పోటీల ముగింపు సందర్భంగా బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో విజేతలకు బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు. పిల్లల తల్లిదండ్రులు ఇవ్వాల్సింది అసి ్ కాదని మంచి అరోగ్యం ఇవ్వాలన్నారు. అరోగ్యం పై ప్రతి ఒక్కరూ దృష్టిపెట్టాలన్నారు. విద్యార్థులకు విద్య ఎంతో ముఖ్యమో.. క్రీడలు కూడా అంతే ముఖ్యమన్నారు. క్రీడలు మానసికోల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయన్నారు. సిద్దిపేట విద్యతో పాటు క్రీడ రంగంలో అగ్రగామిగా నిలుస్తుందన్నారు. త్వరలో ఇండోర్ షటిల్ కోర్టును ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సిద్దిపేట, గజ్వేల్ పట్టణాలలో అంతర్జాతీయస్థాయిలో క్రీడా ప్రాంగాణాలను నిర్మించి క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. జాతీయ, అంతర్జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొనేలా సిద్దిపేటలో క్రీడాకారులకు శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. రాబోయే రోజుల్లో సిద్దిపేటలో జాతీయ, అంతర్జాతీయ క్రీడలు నిర్వహిస్తామన్నారు. సిఎం స్వంత జిల్లా క్రీడాకారులు సిఎం కప్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో రాణించి సిఎం కప్‌ను స్వంతం చేసుకోవాలన్నారు. జిల్లా నుంచి క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. సిద్దిపేట క్రీడ మైదానాన్ని మరింత అభివృద్ధి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ మాట్లాడుతూ సిఎం కప్ క్రీడల పోటీలలో 11 క్రీడలలో మండల స్థాయిలో పోటీలు నిర్వహించగా 6,144 మంది, జిల్లా స్థాయిలో996 మంది క్రీడాకరులు పాల్గొన్నారని తెలిపారు. 185 మంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. డిఎస్ఓ నాగేందర్, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు పాల సాయిరాం తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, క్రీడాకారులు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట పరిశుభ్రతలో శుద్ధిపేట కావాలి
అనంతరం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీలో తడి, పొడి చెత్త, వార్డుల్లో కంపోస్టు తయారీ కేంద్రాలు, డిఆర్సీసి కేంద్రం పనితీరు, పట్టణ అభివృద్ధి పనులపై మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు, జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్, వైస్ చైర్మన్ కనకరాజు, కమిషనర్ సంపత్‌కుమార్, కౌన్సిలర్లతో కలిసి సమావేశం నిర్వహించారు. సిద్దిపేట పరిశుభ్రతలో శుద్ధిపేట కావాలని..అందమైన అకుపచ్చ అహ్లాదరకమైన సిద్దిపేట పట్టణం చేద్దామన్నారు. నిధులు ఖర్చు చేయడం కంటే సద్వినియోగం చేసుకోవడం ముఖ్యమన్నారు. డంప

ఖైరతాబాద్ వినాయకుడి కర్ర పూజ

ఖైరతాబాద్, మే 24 ప్రభాతవార్త: రాష్ట్ర రాజధాని నగరంలోని అతి పెద్ద భారీ వినాయకుడి ప్రతిమ ఏర్పాటుకు త్వరలో కర్ర పూజ జరగనుంది. ఖైరతాబాద్‌లో కొలువుదీరే ప్రతిమ కర్ర పూజ అంగరంగ వైభవంగా జరుగనుంది. వారం రోజుల్లో జరిగే కర్ర పూజ కార్యక్రమానికి వేదపండితులతో పాటు, వివిధ పార్టీల రాజకీయ ప్రముఖులు, అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల వారు, ఉత్సవ కమిటి ప్రతినిధుల బృందం, స్థానికంగా పెద్దలు, ఇలా హాజరయ్యే అవకాశం ఉంది.

పూర్వ విద్యార్థుల పరీక్షలు రాసుకునేందుకు చివరి అవకాశం

బేగంపేట మే 24,ప్రభాతవార్త : బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యను అభ్యసించిన (2013-2020) పూర్వ విద్యార్థులు తమకు మిగిలిపోయిన పరీక్షలను పూర్తి చేసుకునేందుకు చిట్ట చివరి అవకాశంగా పరీక్షలకు అనుమతిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా.కె.పద్మావతి ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈ నెల 24వ తేదీ నుంచి జూన్ నెల 5వ తేదీ వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా జూన్ 6వ తేదీ నుంచి 9వ తేదీ వరకు రూ 100 అపరాధ రుసుముతో జూన్ 12వ తేదీ వరకు రూ 500అపరాధ రుసుముతో ఫీజు చెల్లించవచ్చన్నారు. పూర్తి వివరాలకు కళాశాల వెబ్‌సైట్, కళాశాల పరీక్షల విభాగాన్ని సందర్శించి తెలుసుకోవచ్చని తెలియజేసారు.

ఈనెల 26న తెలంగాణ ఫారెస్ట్ అకాడమీ దూలపల్లిలో విద్యార్థులకు పోటీ పరీక్షలు

కొంపల్లి,మే24 ప్రభాతవార్త: జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా దూలపల్లిలోని తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ అకాడమీ ఆధ్వర్యంలో పాఠశాల, కళాశాలల విద్యార్థులకు డ్రాయింగ్, ఎస్సే రైటింగ్స్‌పై పోటీలను నిర్వహిస్తున్నట్లు బుధవారం పత్రికా ప్రకటన విడుదల చేసింది. ఈ పోటీలలో 7వ తరగతి విద్యార్థుల వరకు డీఫారెస్టేషన్, కన్సీ క్వెన్సెస్‌పై డ్రాయింగ్, 8,9,10వ తరగతి విద్యార్థులకు ప్లాస్టిక్ పొల్యూషన్ అండ్ సొల్యూషన్‌పై ఎస్సే రైటింగ్, కళాశాల విద్యార్థులకు ఛేంజ్ ఆఫ్ లైఫ్ స్టైల్ ఎట్ ఇండ స్ట్రియల్ అండ్ కమ్యూనిటీ లెవల్స్ ఫర్ ఎన్విరాన్మెంట్‌పై ఎలోక్యూషన్ విభాగంలో ఈనెల 26న ఉదయం 10:30 గంటలకు నిర్వహి స్తున్నట్లు అకాడమీ తెలిపింది. పూర్తి వివరాల కోసం డిప్యూటీ డైరెక్టర్ ఎస్.ఏ.నాగిని భాను (సెల్: 9491426542), అసి స్టెంట్ డైరెక్టర్ రామ్మోహన్ (సెల్:9849333055),కో-ఆర్డినేటర్ ధర్మ చంద్ర కుమార్ (సెల్9440278711)లను సంప్రదించగలరు.

మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలి : గజ్జెల నాగేశ్

మారేడ్‌పల్లి సుబ్రమణ్య స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న గజ్జెల నాగేశ్

అడ్డగుట్ట, మే 24 ప్రభాతవార్త: మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలని, స్వామివారిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్ తెలిపారు. బుధవారం మారేడ్‌పల్లిలోని శ్రీ సుబ్రమణ్య స్వామి దేవాలయం నూతన ధర్మకర్తల ప్రమాణ శ్రీ కారోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సంతోష్ యాదవ్, ఈఓ సుధాకర్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు ప్రభుగుప్త, కిరణ్,రావుల సతీష్, సనాది శ్రీను, చొల్లేటి రమేశ్, నాగేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

50 లక్షల వ్యయంతో నిర్మించిన వెర్టికల్ గార్డెన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలేరు

వెర్టికల్ గార్డెన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, మే 24 ప్రభాతవార్త: నల్లకుంట డివిజన్‌లోని ఫివర్ ఆసుపత్రి సమీపంలో 50 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన వెర్టికల్ గార్డెన్‌ను బుధవారం స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ ప్రజలకు మౌలిక సౌకర్యాల కల్పనతోపాటుగా నగర ప్రాంతాల సుందరీకరణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. ఇందులో భాగంగానే ఈ వర్టికల్ గార్డెన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీంతోపాటు అంబర్‌పేట నియోజకవర్గంలో రోడ్లు, తాగునీరు, డ్రైనేజీవ్యవస్థ, విద్యుత్ లైన్లు వంటి పనులను కూడా దశలవారిగా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విజయగణపతి ఆలయం వార్షికోత్సవ వేడుకలు

చిక్కడపల్లి, మే 24 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లోని చిక్కడపల్లి జ్ఞానమందిర్‌లో విజయగణపతి ఆలయం 22వ వార్షికోత్సవ వేడుకలకు స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్, నగర బిజెపి నేత ఎ.వినయకుమార్ పాల్గొన్నారు. దేవాలయంలో స్వామివారిని దర్శించు కుని పూజలు నిర్వహించారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వండి

సికింద్రాబాద్ తహశీల్దార్ శైలజ ను కలిసి వినతి పత్రం అందజేస్తున్న షేక్ నయీం తదితరులు

బేగంపేట మే 24, ప్రభాతవార్త : కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని రసూల్‌పురా వార్డు నెంబరు 2లో నివసిస్తున్న పేదలకు ప్రభుత్వ ప రంగా స్థలాలు మంజూరు చేయాలని బోయిన్‌పల్లి ఏఎమ్‌సీ డైరక్టర్ షేక్ నయీం ఆధ్వర్యంలో కె.యాదగిరి, యూసఫ్‌బేగం, షాహిద్ ఆలీ,బాలు, జాకీ, సిరాజ్ తదితరులు సికింద్రాబాద్ తహశీల్దార్ శైలజ ను కలిసి వినతి పత్రం అందించారు.రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన భూమి ఉన్నట్లైతే దాన్ని పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం మంజూరు చేయాలని వారు తహశీల్దార్‌కు విజ్ఞప్తి చేసారు. అలాగే వార్డు 2లో ఒక సారి అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని కోరగా తహశీల్దార్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే సర్వేయర్‌ను పంపి ప్రభుత్వ భూమి కోసం సర్వే నిర్వహించనున్నట్లు హామీ ఇచ్చారన్నారు.అనంతరం నయీం మాట్లాడుతూ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇంచార్జి మర్రి రాజశేఖరరెడ్డి సూచనల మేరకు సికింద్రాబాద్ తహశీల్దార్‌ను కలిసి సమస్యను వివరించినట్లు తెలిపారు.

సివిల్స్‌లో పది శాతం తెలుగువారిని నిలబెట్టటమే లక్ష్యం

ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ శ్రీకాంత్ విన్నకోట

ధర్నాచౌక్, మే 24, ప్రభాతవార్త: సివిల్స్‌సాధించిన వారిలో పదిశాతం తెలుగువారిని ఉంచటమే లక్ష్యంగా అనలాగ్ ఐఏఎస్ అకాడమీ కృషి చేస్తోందని ఆ సంస్థ డైరెక్టర్ శ్రీకాంత్ విన్నకోట స్పష్టం చేశారు. యూపీఎస్సీ సివిల్స్ ఫలితాలలో మూడవ ర్యాంకు, ఎనిమిదవ ర్యాంకులతో పాటు 64 ర్యాంకులు సాధించిన సందర్భంగా బుధవారం దోమలగూడలోని అనలాగ్ ఐఏఎస్ అకాడమీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ తెలుగు విద్యార్థులకు మంచి శిక్షణ అందించాలనే లక్ష్యంతో ఢిల్లీ నుండి ఎంతో అనుభవం ఉన్న ఫ్యాకల్టీలను పిలిపించి, తమ అకాడమీ ద్వారా శిక్షణ ఇప్పిస్తున్నామని, దాని ఫలితంగా నేడు విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారని తెలిపారు. ర్యాంకులు సాధించాలంటే కేవలం చదువుతూ ఉండటం ఒక్కటే మార్గం కాదని, రోజూ ప్రాక్టీస్‌తో పాటు రివిజన్, రోజు వారీ పరీక్షలు, హ్యాండ్ హోల్డింగ్ వంటివి ప్రధానమని అన్నారు. ఒకేసారి ర్యాంకు సాధించటం ఎవరికైనా కష్టమేనని, ర్యాంకు రాలేదని ఎవరూ నిరుత్సాహపడకుండా మరో అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా అన్నింటినీ సమర్థవంతంగా ఎదుర్కొని, శిక్షణ ఇచ్చే సమయంలో ప్రతి విద్యార్థిని వ్యక్తిగతంగా ప్రోత్సహిస్తూ, సలహాలు, సూచనలు అందించటంతో పాటు, ఉన్నతమైన స్టడీ మెటీరియల్ రూపొందించి, అభ్యర్థులకు శిక్షణ ఇవ్వటం అనలాగ్ ప్రత్యేకత అన్నారు. తమ అకాడమీలో అస్ట్రా స్కాలర్‌షిప్ ద్వారా ప్రతి జిల్లా నుండి ముగ్గురిని సెలక్ట్ చేసి, వారికి ఫీ రాయితీ కల్పిస్తున్నామని తెలిపారు. గత 21 సంవత్సరాలుగా సుమారు 700 మందిని సివిల్ సర్వెంట్స్‌గా దేశానికి అందించటం ఎంతో ఆనందంగా ఉందని, దేశనిర్మాణానికి తమ వంతు బాధ్యతగా అనలాగ్ ఐఏఎస్ అకాడమీ పునరంకితం అయిందని పేర్కొన్నారు. అనంతరం పేద కుటుంబం నుండి 410వ ర్యాంకు సాధించిన దొంగ్రె రేవయ్యను అనలాగ్ అకాడమీ పక్షాన సత్కరించారు.

పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు నామకరణం చేయాలి

తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం కార్యదర్శి బి.రఘు ప్రధానికి విజ్ఞప్తి

సైఫాబాద్, మే 24 ప్రభాతవార్త: ఈ నెల 28న ఢిల్లీలో నూతన పార్లమెంట్ భవనాన్ని ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభిస్తున్న నేపథ్యంలో ఈ భవనానికి రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ పేరు నామకరణ చేయాలని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర కార్యదర్శి బదనాపురం రఘు విజ్ఞప్తి చేశారు. దేశంలోని కోట్లాది మంది ప్రజలకు అమోదయోగ్యంగా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని, ఆయన సేవలను ప్రపంచ వ్యాప్తంగా గుర్తించడం జరిగిందని, ఐక్యరాజ్య సమితి సైతం ప్రపంచ మేధావిగా గుర్తించిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయంకు సిఎం కెసిఆర్ డా.బి.ఆర్.అంబేద్కర్ పేరు నామకరణం చేశారని ఆయన గుర్తు చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే కేంద్ర ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్న నేపథ్యంలో అంబేద్కర్ పేరు పెట్టడానికిగల అభ్యంతరం ఏమిటిని ప్రశ్నించారు. ప్రధాని పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు నామకరణ చేయాలని కోరారు.

తెలుగుజాతి గౌరవ పతాకాన్ని ఎగురవేసింది ఎన్టీఆర్

తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

జ్యోతిప్రకాసనంచేసి ఎన్టీఆర్‌కు నృత్యనీరాజనాన్ని ప్రారంభిస్తున్న వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, హీరో మురళీమోహన్, నటి కావ్య

రవీంద్రభారతి, మే 24 ప్రభాతవార్త : తెలుగుభాష, సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, ఆత్మగౌరవాన్ని ప్రపంచా నికి చాటిన మహోన్న తుడు డా. నందమూరి తారక రామారావు అని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమో హన్‌రావు శ్లాఘించారు. మాంగళ్యం ఫౌండేషన్, రాధక సంగీత నృత్య అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో రవీం ద్రభారతి ప్రధాన మందిరంలో ఎన్.టి.రామారావు శతజయంతిని పురస్క రించుకొని శాస్త్రీయ, సంగీత నృత్యనీరాజనం పేరిట ఘననివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, జయభేరి అధినేత, ప్రముఖ సినీనటుడు, మాజీ పార్లమెంటు సభ్యుడు మురళీమోహన్, బలగం ఫేమ్ నటి కావ్య తదితరులు పాల్గొని జ్యోతిప్రకాసనంచేసి నృత్యప్రదర్శనలను లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. తెలుగుజాతి ఉన్నంతకాలం ఎన్టీఆర్ వారి చిరస్థాయిగా నిలిచే ఉంటారన్నారు. ఆయన శతజయంతి వైభవంగా నిర్వహిస్తూ నృత్యనీరాజనం సమర్పించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీనిర్మాత డా. బత్తిని కీర్తిలతగౌడ్, ప్రముణ నాట్యగురువులు ఇందిరా పరాశరం, డా. బిందు అభినయ్, రంగమణి, రాధిక, రాజేశ్వరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఫలక్‌నుమా ఎసిపి షేక్ జహంగీర్‌కు అడిషనల్ ఎస్‌పిగా పదోన్నతి

చార్మినార్, మే 24 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలో అత్యంత కీలకమైన ఫలక్‌నుమా డివిజన్ ఎసిపిగా విధులు నిర్వహిస్తున్న షేక్ జహంగీర్ అడిషనల్ ఎస్‌పిగా పదోన్నతి పొందారు. అడిషనల్ ఎస్‌పిగా పదోన్నతి లభించిన షేక్ జహంగీర్ తెలంగాణ రాష్ట్రంలోని రాచకోండ, తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ, ఖమ్మం సిసిఎస్‌లో ఎసిపిగా పని చేశారు. సంవత్సరం క్రితం షేక్ జహంగీర్ ఖమ్మం నుంచి ఫలక్‌నుమా ఎసిపిగా బదిలీపై వచ్చారు. ప్రస్తుతం ఫలక్‌నుమా డివిజన్ ఎసిపిగా విధులు నిర్వహిస్తున్న షేక్ జహంగీర్‌కు అడిషనల్ ఎస్‌పిగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.కాగా విధి నిర్వాహణలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన హైదరాబాద్ పాతబస్తీ ఫలక్‌నుమా ఎసిపి షేక్ జహంగీర్‌కు కొద్ది రోజుల క్రితం రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో హోంమంత్రి మహమూద్ అలీ తెలంగాణ రాష్ట్ర ఉత్తమ సేవా పతకం అందజేసిన విషయం విధితమే.

కుత్బుల్లాపూర్ లో భూగర్భ డ్రైనేజీ, సిమెంట్‌రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక శ్రద్ధ

కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ ఎంఎల్ఎ కె.పి.వివేకానంద్, గౌరీష్‌లను సత్కరిస్తున్న స్థానికులు

కుత్బుల్లాపూర్, మే 24 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలో అపరిష్కృతంగా వున్న భూగర్భ డ్రైనేజీ, సిమెంట్‌రోడ్ల పనులను తక్షణం చేపట్టాలని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ ఆదేశించారు. కుత్బుల్లాపూర్ డివిజన్ వాజ్‌పాయ్‌నగర్‌లో 66వరోజు ప్రగతియాత్రలో భాగంగా స్థానిక మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్‌తో కలిసి పర్యటించారు. ఈసందర్భంగా దేవరకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి తన పూర్తి సహాయ, సహకారాలు అందిస్తానని హామీఇచ్చారు. కుత్బుల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్ మాట్లాడుతూ ప్రజలకు డివిజన్ పరిధిలో ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చినట్లు పేర్కొన్నారు. మిగిలిన భూగర్భ డ్రైనేజీ, సిమెంట్ రోడ్ల పనులను కూడా వెంటనే చేపట్టేందుకు అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ డిప్యూటీ ఇంజనీరు పాపాయమ్మను వివిధ పనులను పూర్తిచేసందుకు తగిన చర్యలు తీసుకోవాలని శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ ఆదేశించారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ డివిజన్ తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, కార్యదర్శి సత్తిరెడ్డి,యోజకవర్గ టిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్‌యాదవ్, టిఆర్ఎస్ మహిళా విభాగం నాయకులు, మాజీ కౌన్సిలరు ఇందుకూరి సూర్యప్రభ రమణరాజు,టిఆర్ఎస్ నేతలు బోలోజు కిశోర్‌చారి, నార్లకంటి బాలయ్య, బాస్కర్‌రాజు, ఉమేశ్, యాదగిరి, జయంచారి, జాలిగం రాకేశ్, నజీర్, బ్రిజేశ్, వెంకటరమణి, జానకి తదితరులు పాల్గొన్నారు.

ధర్మకర్తలు ఆలయ అభివృద్ధికి పాటుపడాలి : మంత్రి తలసాని

మారేడ్‌పల్లి శ్రీ సుబ్రమణ్య స్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ శ్రీకారోత్సవంలో పాల్గొన్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఆలయ చైర్మన్ సంతోష్ యాదవ్, ఈఓ సుధాకర్, ఏసి శేఖర్ తదితరులు

కంటోన్మెంట్, మే 24 ప్రభాతవార్త: భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అభివృద్ధికి ఆలయ అబివృద్ధికి ధర్మకర్తలు కృషి చేయాలని రాష్ట్ర పశుసంవర్ధక,సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచినశ్రీ సుబ్రమణ్య స్వామి దేవాలయం నూతన పాలక మండలి ప్రమాణశ్రీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ అండాలు నూతన ధర్మకర్తలతో ప్రమాణం చేయించారు. అనంతరం కమిటీ సభ్యులకు శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ దేవదాయ శాఖ అధికారులు, ధర్మకర్తలు, అర్చకులు కలిసి సమన్వయంతో ఆలయ అభివృద్ధికి పాటుపడాలన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఆలయాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ఆలయం ముందు ఉన్న రోడ్లు,డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి తానే నిధులు మంజూరు చేయించామన్నారు. ఈ ఎసందర్భంగా ఆలయ చైర్మన్‌గా చిరబోయిన సంతోష్ యాదవ్‌ను నియమించినట్లు ప్రకటించారు. ఆలయ ధర్మకర్తలుగా చొల్లేటి రమేశ్, వేణుగోపాల్ చారి, నర్సింగ్‌రావ్, జి.నాగేందర్ యాదవ్, జోగుల భాస్కర్, కె.పద్మజలను ధర్మకర్తలుగా, ఎక్స్ అఫిసియో మెంబర్‌గా ఆలయ ప్రధాన అర్చకులు టి.రాజేశ్వర్మలను నియమించినట్లు మంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అసిస్టెంట్ కమిషనర్ శేఖర్, ఇన్‌స్పెక్టర్ అండాలు, ఆలయ ఈఓ సుధాకర్ యాదవ్, దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు మాజీ కార్పొరేటర్ లాస్య నందిత, బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, బిఆర్ఎస్ నేతలు పిట్ల నాగేశ్, నాగినేని సరిత, ఉమా శంకర్ పాల్గొన్నారు.

ఐవిఎఫ్ ద్వారా గర్భం దాల్చిన జంటలను సత్కరించిన ఒయాసిస్ ఫెర్టిలిటీ

బేగంపేట మే 24,ప్రభాతవార్త : ఐవిఎఫ్ ద్వారా గర్భం దాల్చిన జంటలను ఒయాసిస్ ఫెర్టిలిటీ సత్కరించింది. సికింద్రాబాద్ ఒయాసిస్ ఫెర్టిలిటీ క్లినికల్ హెడ్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ పరీనాజ్ పర్వార్ ఆధ్వర్యంలో గర్భం దాల్చిన జంటలను సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంతానం కలగకపోవడాన్ని కళంకంగా భావిస్తున్న కారణంగా కొన్ని కుటుంబాలు కొంత మానసిక వేదనకు గురవుతున్నాయి.సరైన వైద్యం ద్వారా మాత్రమే జంటలు తాము తల్లి దండ్రులు అయ్యే కలను సాకారం చేయడంలో సహాయ పడుతుంది.మొత్తం 15శాతం మంది వరకు సంతాన లేమి సమస్యలతో బాధపడుతుండగా అందులో కేవలం 3శాతం మంది మాత్రమే సంతాన సాఫల్య చికిత్స సహాయాన్ని తీసుకుంటున్నారు.అస్థిర జీవన శైలి, ఊబకాయం, ధూమపానం వైద్య పరమైన కారణాలు పర్యావరణ కారకాలు భారత దేశంలో సంతానలేమి సమస్య పెరగడానికి ప్రధాన కారణాలుగా మారాయన్నారు.ఈ సందర్భంగా ఆమె తల్లులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు.

పేదింటి ఆడబిడ్డ పెళ్లికి సహాయం

వదువుకు పుస్తెమట్టెలు అందజేస్తున్న మాజీ సర్పంచ్ కావలి గణేష్

దుండిగల్, మే 24 ప్రభాతవార్త : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి 5వార్డులో నివాసం ఉంటున్న బ్యాగరి రమేష్, లక్ష్మీ దంపతుల కుమార్తెకు వివాహం కుదిరింది. రమేష్,లక్ష్మీ దంపతులది నిరుపేద కుటుంబం కావడంతో కుమార్తె వివాహం చేసేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. విషయం తెలుసుకున్న మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు సర్పంచ్ కావలి గణేష్ బుధవారం వారికి ఇంటికి వెళ్ళి పుస్తె మట్టెలను అందజేశారు. ఈసందర్భంగా రమేష్ కుటుంబ సభ్యులు గణేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్రాంతికుమార్, దేవా తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్,డిగ్రీ,పిజి విద్యను ఉచితంగా అందిస్తాం

విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థినీతో మాట్లాడుతున్న జి.జి.వై.ఎఫ్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్

బేగంబజార్,మే24 ప్రభాతవార్త: గడ్డం గంగాధర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోషామహల్ నియోజకవర్గానికి చెందిన విద్యార్థీ, విద్యార్థులకు ఇంటర్,డిగ్రీ,పిజి విద్యను ఉచితంగా అందిస్తామని గడ్డం గంగాధర్ ఫౌండేషన్,బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు.ఉచితంగా ఇంటర్, డిగ్రీతోపాటు పిజి విద్యను అందించే ప్రక్రియ మొదలు పెట్టినట్లు చెప్పారు. విద్యార్థినీ,విద్యార్థుల తల్లిదం డ్రులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు.అన్ని వర్గాల విద్యార్థులు తమ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలన్నారు.

లక్షలాది రూపాయల వ్యయంతో గ్రంథాలయాల అభివృద్ధి

నగర గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ప్రసన్న రామ్మూర్తి

గ్రంథాలయ భవనానికి భూమి పూజ చేస్తున్న నగర గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ప్రసన్న రామ్మూర్తి తదితరులు

చిక్కడపల్లి, మే 24 ప్రభాతవార్త: నగర కేంద్ర గ్రంథాలయం పరిధిలోని 81 శాఖా గ్రంథాలయాలకు రూ.65లక్షలతో నూతన పుస్తకాలను కొనుగోలు చేసి పాఠకులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని అశోక్‌నగర్ నగర గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ప్రసన్న రామ్మూర్తి అన్నారు. అశోక్‌నగర్‌లోని నగర కేంద్ర గ్రంథాలయంలో ఆమె బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఉప్పుగూడలో నిర్మించతలపెట్టిన నూతన భవనానికి ఈ రోజు భూమి పూజను సంస్థ కార్యదర్శి ఎం.పద్మజతో కలిసి చేయడం జరిగిందన్నారు. పుస్తకాలు కొనుగోలు చేయడం వల్ల పోటీపరీక్షల అభ్యర్థులకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు మరెన్నో లక్షలతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. సికింద్రాబాద్‌లో రూ.3కోట్ల వ్యయంతో అత్యాధునిక గ్రంథాలయం నిర్మించామన్నారు. ప్రతి రోజు అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయానికి 3వేల మంది పాఠకులు, పోటీపరీక్షల అభ్యర్థులు వస్తుంటారన్నారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీధర్, పౌరగ్రంథాలయాల శాఖ డైరెక్టర్ శ్రీనివాస్‌చారి నేతృత్వంలో పలు అంశాలపై చర్చించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

సోసిన్ రేవెళ్ల ఇచ్చిన ప్రోత్సాహంతో సివిల్స్‌లో ర్యాంకు వచ్చింది

చిక్కడపల్లి, మే 24 ప్రభాతవార్త: ఆంత్రొపాలజీ సబ్జెక్ట్ నిపుణురాలు సోసిన్ రేవెళ్ల ఇచ్చిన ప్రోత్సాహం వల్లనే సివిల్స్ సర్వీసెస్ పరీక్షల్లో ర్యాంకు రావడానికి దోహద పడిందని 22వ ర్యాంకర్ పవన్ దత్త అభిప్రాయపడ్డారు. పవన్‌దత్తా బుధవారం అశోక్‌నగర్‌లోని సోసిన్ క్లాసెస్ ఐఏఎస్ అకాడమి సంస్థ అధినేత్రి, ఆంత్రొపాలజీ సబ్జెక్ట్ నిపుణురాలు సోసిన్ రెవెళ్ల ఆధ్వర్యంలో ర్యాంకర్ పవన్ దత్తను ఘనంగా సత్కరించి అభినందించారు. ఉదయం నుంచి రాత్రి వరకు చదవాలని ఏమిలేదని, తాను సివిల్స్ పరీక్షను ఎలాంటి ఆందోళన లేకుండా సన్నద్ధమై మొదటి ప్రయత్నంలోనే తాను ఈ ఘనత సాధించానని అన్నారు. తాను డాక్టర్‌ను కావడం వల్ల ఇంటర్వ్యూలో మెడికల్ రంగం నుంచి ప్రశ్నలు వచ్చాయన్నారు. దేశంలోనే ఆంత్రొపాలజీ సబ్జెక్ట్‌లో ప్రముఖులు అని సోసిన్ రేవెళ్ళ అని, తనకు ఈ సబ్జెక్ట్‌లో అత్యధిక మార్కులు వచ్చి ఉంటే ఆ ఘనత సోసిన్ రెవెళ్ళకే దక్కుతుందని అన్నారు. సోసిన్ రెవెళ్ళ మాట్లాడుతూ సివిల్స్ రాయడానికి వస్తున్న యువత మొదటి ప్రయత్నంలోనే సాధించడం అనూహ్య పరిణామం అని అన్నారు.

"బ్రహ్మణ భవన్" ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలి

భారతీయ భాగ్యనగర అర్చక పురోహిత సంఘం అధ్యక్షులు గట్టు శ్రీనివాసాచార్యులు

బ్రాహ్మణభవన్ నిర్మాణప్రాంతాన్ని పరిశీలిస్తున్న గట్టు శ్రీనివాసచార్యులు తదితరులు

హైదరాబాద్, మే 24, ప్రభాతవార్త: ఈనెల 31న కోకాపేట్ సమీపంలోని గోపనపల్లిలో 6ఎకరాలల్లో 12కోట్ల నిధులతో నిర్మించిన "బ్రాహ్మణ భవ

మాట్లాడుతున్న ఎంపిపి లతానరేందర్‌రెడ్డి

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీలు పంపించాలి

మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిపి గాంధారి లతానరేందర్‌రెడ్డి

తొగుట, మే 24, ప్రభాతవార్త: మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల పరిషత్ అధ్యక్షురాలు గాంధారి లతానరేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రవాణా సౌకర్యం మెరుగుపడినందున బస్సును మండల కేంద్రానికి వచ్చేలా చూడాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీలు సమయానికి రాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పంపించిచాలన్నారు. వర్షాకాలం ప్రారంభం అవుతుండడంతో రైతులకు పచ్చిరొట్టే, విత్తనాలు అందుబాటులో ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్లారెడ్డిపేట గ్రామంలో నిరి ్మంచిన డబుల్ బెడ్ రూం కాలనీకి మిషన్ భగీరథ నీరు రావడం లేదని ఎంపిటిసి సంబంధితశాఖ అధికారులకు విన్నవించారు. 15వ ఆర్థిక సంఘం ద్వారా మండలానికి కేటాయించిన రూ.2,22,89,200తో ఆయా ఎంపిటిసి పరిధిలో పనులు చేపట్టుటకు నిధులు కేటాయించినట్లు ఎంపిపి తెలిపారు. నిధులు మురికి కాల్వల నిర్మాణం చేపట్టటానికి సమావేశం ఆమోదం తెలిపింది. సమావేశంలో మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పెద్దచెరువు మరమ్మతుకు రూ.47 లక్షలు మంజూరు

సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఉమేష్‌చంద్రం

చిన్నకోడూరు, మే 24, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని పెద్దచెరువు అభివృద్ధికి రూ.47 లక్షల నిధులు మంజూరైనట్లు సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కాముని ఉమేష్‌చంద్ర తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ బిఆర్‌ఎస్ సర్కారు రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. రైతులను అభివృద్ధి చేయడమే సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు లక్ష్యమన్నారు. పెద్దచెరువు అభివృద్ధికి రూ. 47 లక్షలు మంజూరు చేసిన మంత్రి హరీష్‌రావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృది ్ధకి నిరంతరం సహాయ సహకారాలు అందిస్తున్న మంత్రి హరీష్‌రావుకు ప్రజలు ఎంతో రుణపడి ఉంటారని తెలిపారు. గ్రామాభివృద్ధియే తన ధ్యేయమన్నారు.

పెద్దమ్మ తల్లి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే

పెద్దమ్మ తల్లి ఉత్సవాలలో పాల్గొన్న పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

బెజ్జంకి, మే 24, ప్రభాతవార్త : మండల పరిధిలోని దాచారం గ్రామంలో ముదిరాజ్ కులస్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెద్దమ్మ తల్లి జాతర ఉత్సవాల్లో బుధవారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొని అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీలో నిర్వహించిన పాలకవర్గం కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయాకార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీశ్రేణులు లింగాల నిర్మల, కనగండ్ల కవిత, కచ్చు రాజయ్య, పాకాల మహిపాల్‌రెడ్డి, హనుమండ్ల లక్ష్మారెడ్డి, పెంటమీది శ్రీనివాస్‌గౌడ్, చింతల పల్లి సంజీవరెడ్డి, రాగుల మొండయ్య, టేకు తిరుపతి, కవ్వ లింగారెడ్డి, లక్ష్మణ్, తిరుపతి, శేఖర్‌బాబు, ఎలుక దేవయ్య, దీటి రాజు, దీటి బాలనర్సు పాల్గొన్నారు.

కుల వృత్తులలో గౌడ కులస్తులను చేర్చాలి

మాట్లాడుతున్న గౌడ సంఘం నాయకులు

తొగుట, మే 24, ప్రభాతవార్త : కుల వృత్తులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తున్న క్రమంలో గౌడ కులస్తులనూ చేర్చాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుడు అహ్మదిపూర్ రాజుగౌడ్ అన్నారు. లింగాపూర్‌లో బుధవారం ఆయన మాట్లాడారు. కనుమరుగైపోతున్న కుల వృత్తులను ప్రోత్సహించడానికి సిఎం కెసిఆర్ కులవృత్తులకు లక్ష రూపాయాలు కేటాయించడం సంతోషంగా ఉందని, గౌడవృత్తిని బిసి కుల వృత్తులలో చేర్చాలన్నారు. సిఎం కెసిఆర్ బిసిల అభివృద్ధికి విన్నూత పథకాలు ప్రవేశపెట్టడం హర్షనీయమన్నారు. ఈత, తాటి, ఖర్జూర వనాలను పెంచుతూ గీత వృత్తిని కాపాడాలన్నారు. గీత వృత్తినే కుల వృత్తిగా జీవిస్తున్న గీత కార్మికులను ప్రభుత్వం అదుకోవాలన్నారు. ప్రభుత్వ స్థలాలలో అసక్తి ఉన్న రైతులకు వ్యవసాయ భూములలో ఈత, తాటి, ఖర్జూర వనాలను పెంచే విధంగా కృషి చేయాలన్నారు.

ఉపాధి హామీ పని దినాలు, కూలీలు పెంచాలి

-గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేశ్‌నాయక్

కూలీలతో మాట్లాడుతున్న వెంకటేష్‌నాయక్

అక్కన్నపేట, మే 24, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉపాధి హామీ కార్మికులకు పనిదినాలు పెంచడంతోపాటు కూలీలను పెంచాలని గిరిజన సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వెంకటేష్‌నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం గండిపల్లిలో ఉపాధిహామీ పనులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఉపాధి కూలీలకు సరైన సమయంలో కూలీ డబ్బులు అందడం లేదని ప్రభుత్వం వెంటనే స్పందించి కూలీ డబ్బులు సరైన సమయంలో పడేవిదంగా కృషి చేయడంతోపాటు ఉపాధి హామీలో పనిదినాలు,పనులను సైతం పెంచాలన్నారు.అంతే కాకుండా పనికి వచ్చే కూలీలకు పని ప్రాంతంలో మంచినీటితో పాటు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు తిరుపతి, చంద్ర, ధర్మ, బిల్య, ఏర్జన్, జుమ్లా, శ్రీను, జగ్గ పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న సిఎం కెసిఆర్

గజ్వేల్, మే 24 (ప్రభాతవార్త): రైతులకు రుణమాఫీ చేసి అండగా ఉంటానని, ఎరువులు ఇస్తానని చెప్పిన సిఎం కెసిఆర్ రైతులను మోసం చేస్తున్నారని మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి అన్నారు.బుధవారం మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయించగా అందుకు సంబంధించిన డబ్బులు బ్యాంకు ఖాతాలలో జమచేయడంతో బ్యాంకు అధికారులు రుణాల కిందికి పట్టుకుంటున్నారన్నారు.అసెంబ్లీలో సిఎం కెసిఆర్ రైతులకు లక్షవరకు రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటి వరకు మాఫీ చేయలేదన్నారు. ఇప్పటికైనా స్పందించి రైతుల రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో మహిళలపై దాడులు పెరుగుతున్నాయి

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు

సిద్దిపేట రూరల్, మే 24, ప్రభాతవార్త : బిఆర్‌ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటివరకు మహిళల పట్ల అసభ్యకరమైన వ్యాఖ్యలు, దాడులు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయి తప్ప తగ్గడం లేదని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. జిల్లా కేంద్రంలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. మహిళల పట్ల అనుచితంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవడంలో అధికారులు కాలయాపన చేయడం మూలంగానే ఇబ్బందులు తప్పడం లేదన్నారు. సిద్దిపేట పట్టణ మున్సిపాలిటీ మెప్మా విభాగంలో కో-ఆర్డినేటర్‌గా పనిచేస్తున్న ఉద్యోగి టి.సాయికృష్ణ ఆర్పీ మహిళల పట్ల అసభ్యకరంగా కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటన్నారు. సాయికృష్ణ ఎప్పుడు మహిళలను చిన్న చూపు చూస్తూ ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేస్తుంటారని మండిపడ్డారు. సాయికృష్ణ తమను కించపరిచేలా వ్యాఖ్యలు చేశారని అతడిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందించిన ఇటు మహిళ చైర్మన్‌గానీ అటు కమిషనర్‌గానీ పట్టించుకున్న దాఖలాలులేవన్నారు. మహిళ చైర్మన్ ఉండి ఓ ఉద్యోగి మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యాలు చేస్తే చర్యలు తీసుకోకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గతంలోనూ అతడిపై ఎన్నో ఆరోపణలు వచ్చాయని ఓ మాజీ ప్రజాప్రతినిధి అండదండలతోనే మున్సిపాలిటీలో రెచ్చిపోతున్నారని ఆరోపించారు. మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఆర్పీలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సాయికృష్ణపై చర్యలు తీసుకోకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామన్నారు. సమావేశంలో నాయకులు గయాజుద్దీన్, బైరి సాయి, ఫయాజ్, రాకేష్, అనిల్, ప్రేమ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అత్తు

పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే

కాంగ్రెస్ అధికారంలోకి రావాలి: మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి

హుస్నాబాద్, మే 24, ప్రభాతవార్త : పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి అన్నారు.బుధవారం రోజున ప్రవీణ్‌రెడ్డి చేపట్టిన పల్లె పల్లెకు ప్రవీనన్న -గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పొట్లపల్లి గ్రామంలో గల శ్రీ స్వయంభూ రాజరాజేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పార్టీ జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నెరవేర్చబోయే హామీలను ప్రజలకు వివరించారు.ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా యాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏక కాలంలో 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని,వంట గ్యాస్ రూ 500కే అందిస్తామని, సొంత ఇంటి నిర్మాణానికి రూ 5లక్షలు,రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వార 5లక్షల వరకు ఉచిత వైద్యం ,ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే 5వేల ఫించన్,అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు.అన్ని పంటలకు గిట్టు బాటు ధరలు కల్పించడంతో పాటు కౌలు రైతులకు 15వేల సాయం,భూమిలేని ఉపాధి హామీ రైతు కూలీలకు రూ12వేల సహాయం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి,సి ంగిల్‌విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య,వైఎస్ ఎంపిపి దేవసాని నిర్మలనరసింహారెడ్డి,మండల అధ్యక్షులు చందు,జంగపల్లి ఐలయ్య,మంద ధర్మయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఐకెపి వివోఏల సమస్యలను పరిష్కరించాలి

-సిఐటియు జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య

ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న వివోఏలు

గజ్వేల్, మే 24 (ప్రభాతవార్త): న్యాయమైన డిమాండ్ల సాధనకై ఐకెపి వివోఏలు చేపట్టిన సమ్మె బుధవారం 16వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య, ఐకెపి వివోఏల సంఘం నాయకులు నిఖిత, కనకయ్యలు మాట్లాడుతూ ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా వివోఏలను భాగస్వామ్యం చేస్తుందని, తమకు సంబంధంలేని పనులను చేయించుకుంటూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలిపారు. తమకు కనీస వేతనాలు అమలు చేయడంతో పాటు గుర్తింపు కార్డులు, బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో లత, రాజు, భిక్షపతి, ఆండాలు, జ్యోతి, సంతోష్, శ్రీనివాస్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో జిలుగ విత్తనాలు

చిన్నశంకరంపేట, మే 24, ప్రభాతవార్త: జీలుగ విత్తనాలు సాగు చేయడం వల్ల భూసారం పెరుగుతుందని మండల వ్యవసాయాధికారి లక్ష్మీ ప్రవీణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం రాయితిపై అందిస్తున్న జీలగ విత్తనాలు చిన్నశంకరంపేట పట్టణ కేంద్రంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విత్తనాలు అవసరమున్న రైతులు పట్టాపాస్ పుస్తకం,ఆధార్‌కార్డు నకలును సమర్పించి రాయితీపై విత్తనాలను పోంద వచ్చున్నారు. 30 కిలోల బస్తా రాయితీ పోను 845 రుపాయలకు లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నాయిబ్రాహ్మణ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా చంద్రశేఖర్‌నాయి

నర్సాపూర్, మే 24.ప్రభాతవార్త: జిల్లా నూతన నాయిబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులుగా రెడ్డిపల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌నాయి ఎన్నికకావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైనందున నాయిబ్రాహ్మణులు సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా నూతన నాయిబ్రాహ్మణ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్ నాయి ఎన్నికావడం పట్ల నర్సాపూర్ కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్:,ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్,మాజీ జడ్‌పిటిసి శ్రీనివాస్‌గుప్త,ఎంపిటిసి అశోక్, నర్సాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేషం, నాయకులు ఉదయ్‌కుమార్, ఉపసర్పంచ్‌ల మండల ఫోరం అధ్య క్షులు రెడ్డిపల్లి అశోక్‌గౌడ్,జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు శివప్రసాద్‌గౌడ్ పాల్గొన్నారు.

చంద్రశేఖర్‌నాయిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు తదితరులు

నర్సన్నపేటలో బొడ్రాయికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ, ఎఫ్‌డిసి చైర్మన్

నర్సన్నపేటలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట

-దర్శించుకున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

మర్కుక్, మే 24 (ప్రభాతవార్త): మండల పరిధిలోని సిఎం దత్తత గ్రామం నర్సన్నపేటలో మూడు రోజులుగా నాబిశిల బొడ్రాయి ప్రతిష్ట ఉత్సవాలు ఘనంగా నిర్వహించి బుధవారం ప్రతిష్టించారు. ఈ సందర్భంగా వేదపండితుల మంత్రోశ్చరణల మధ్య నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, ఎంపిపి పాండుగౌడ్, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డిలు హాజరై దర్శించుకున్నారు.వారికి జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, స్థానిక సర్పంచ్ మాధవిరాజిరెడ్డి, ఉత్సవ కమిటీ నిర్వాహకులు శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్సీ, ఎఫ్‌డిసి చైర్మన్‌లు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం హయాంలోనే మారుమూల గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతులతో పాటు ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చాక గ్రామాల్లో రైతులు పండించిన చివరి గింజ వరకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. దీంతో రైతులు, ప్రజలు ఆనందంతో గ్రామాల్లో గ్రామ దేవతలకు బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తూ సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గోలి నరేందర్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, మాధవరెడ్డి, ఎల్లారెడ్డి, పర్వతాలు, మహిపాల్‌రెడ్డి, జశ్వంత్ రెడ్డి, స్వామిరెడ్డి, ఐలయ్య, నర్సింహారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆడబిడ్డ వివాహానికి రూ.10వేల సహాయం

మర్కుక్, మే 24(ప్రభాతవార్త): మండలపరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన కర్రోళ్ళ సత్తమ్మ, నర్సింలు దంపతుల కూతురు వివాహానికి ఖర్చుల నిమిత్తం బుధవారం బిఆర్‌ఎస్ మండల బిసిసెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్ రూ.10వేల సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడం ఎంతగానో తృప్తినిస్తుందని తెలిపారు. సంపాదనలో కొంత సమాజ సేవకు ఖర్చుచేస్తానని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు మల్లేశ్‌ముదిరాజ్, చెక్కల నర్సింలు, శ్రీగిరిపల్లి మల్లయ్య, మల్లేశ్, కర్రోళ్ళ రవి, ప్రశాంత్, రాజు, కిరణ్ పాల్గొన్నారు.

రైతుల నుంచి వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలి

ఘటకేసర్, మే 24, ప్రభాతవార్త: రైతుల సమస్యలపై మంత్రి మల్లారెడ్డి కల్లబొల్లి మాటలు చెబుతూ మోసం చేస్తున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘ టకేసర్ మండలం ఎదులాబాద్‌లో బుధవారం వరిధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కర్రె రాజేశ్ ఆధ్వర్యం లో ధరా ్న నిర్వహించారు. ధాన్యం కొనుగోలు చేయడంలో అధికా రులు తీవ్ర జాప్యం చేయడాన్ని నిరసిస్తూ నాయకులు ఇక్కడ ఎండలో బైఠాయించి ఆందోళన చేశారు. ఈసందర్భంగా మేడ్చల్ సమన్వయకర్త వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ 120 మంది రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఎండలో కల్లాం చేసి అమ్మడానికి రైతులు ధాన్యం సిద్ధం చేసినప్పటికి టోకెన్లు ఇచ్చి లిఫ్ట్ చేయకుండా అలసత్వం ప్రదర్శిస్తున్నారని ధ్వజమెత్తారు. 20 రోజుల నుంచి ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో వర ్షం వస్తే తడిసిపోయే ఆస్కారముందని తేమ, తాలు పేరుతో అధికారులు ధాన్యం సక్రమంగా సేకరించకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి మల్లారెడ్డి ఇక్కడికి వచ్చి రైతుల సమస్యలు తెలుసుకోవాలని 4 రోజుల్లో ధాన్యం కొనుగోలు చేయకుండా ఇక్కడే అమరణనిరాహారదీక్ష చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఏఈఓ సురేశ్‌రెడ్డిని అడిగి ధాన్యం సేకరణ, టోకెన్లు, కొనుగోలుపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం రైతుల కల్లాంలో ధాన్యం తూర్పారబట్టి తాలును పరిశీలించారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షు లు వేముల మహేశ్‌గౌడ్, వైస్ ఎంపిపి కర్రె జంగమ్మ, సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి, ఎంపిటిసి గట్టగళ్ల రవి, లీగల్‌సెల్ నాయకులు పాలడుగు అమరేందర్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లె బాబురావుగౌడ్, ఎస్‌టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు నానావత్ సురేశ్‌నాయక్, బిబ్లాక్ ఎస్‌సీ సెల్ అధ్యక్షులు కుర్రి మహేశ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు మెట్టు రమేశ్, కిసాన్‌సెల్ అధ్యక్షులు బొంత రాజిరెడ్డి, సహకార సంఘం డైరక్టర్ కొమిరెడ్డి ఉదయ్‌కు మార్‌రెడ్డి, మాజీ డైరక్టర్లు గాయరు విశ్వనాథం, జవాజి సత్తయ్య, మాజీ ఉపసర్పంచ్ వేముల సత్తయ్యగౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశపావుల వినోద్‌కుమార్, గ్రామకమిటీ అధ్యక్షులు కట్ట అంజనేయులుగౌడ్, గంగి శంకర్, సల్మాన్‌ఖాన్, శంకర్, ప్రసాద్, మాజీ అధ్యక్షులు బండ్లగూడెం అనిల్‌కుమార్‌గౌడ్, మెట్టు నర్సిం హ్మ, వార్డుసభ్యులు రడమల్ల బోజిరెడ్డి, మంచాల సుధాకర్, మాజీ వార్డుసభ్యులు పసులాది నర్సింగ్‌రావు, నాయకులు బింగి రాజేం దర్‌గౌడ్, పులకంటి రాజశేఖర్‌రెడ్డి, కంచర్ల వెంకట్‌రెడ్డి, ఓంప్రకాష్, బసవయ్య, కృష్ణ, సురేశ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్స్, ఓనర్స్‌కు సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలి

ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

ములుగు, మే 24 (ప్రభాతవార్త): ఆటో ట్రాన్స్‌పోర్ట్ వర్కర్లకు బిఆర్‌ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రాగానే ఆటో టాక్స్ రద్దుతోపాటు వారికి ప్రమాదబీమా అందిస్తుందని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం ములుగు మండల పరిధిలోని చిన్నతిమ్మాపూర్, ఆర్‌అండ్‌ఆర్ కాలనీ మామిడ్యాల, బహిలంపూర్ గ్రామాల్లో బిఆర్‌ఎస్ పార్టీ అనుబంధ యూనియన్ బిఆర్‌టియు జెండాను యూనియన్ అధ్యక్షుడు, సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ఏఎంసి చైర్మన్ జహంగీర్, రైతు సమితి అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ కోడూరు భూపాల్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి, బిఆర్‌టియు రాష్ట్ర నాయకులు మారయ్య, బాల్‌రాజ్‌యాదవ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు, ఓనర్లు పడుతున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఆటో యూనియన్ కార్మికులకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అనంతరం ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డిలు మాట్లాడుతూ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్న కుటుంబాలు రాష్ట్రంలో ఎంతోమంది ఉన్నారని, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించేవిధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వారు హామీ ఇచ్చారు. అనంతరం యూనియన్ సభ్యులకు బిఆర్‌టియు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ ఏనుగు బాపురెడ్డి, బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు అర్జున్‌గౌడ్, అంజన్‌గౌడ్, సత్తయ్యచారి, మహేష్‌యాదవ్, యంజాల ఐలయ్యయాదవ్, వీరేశంగౌడ్, శంకరప్ప, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఆటో యూనియన్ సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్సీ, ఎఫ్‌డిసి చైర్మన్‌లు

ట్రిబుల్ ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

త్రిబుల్ ఆర్ సెంటర్‌ను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్

హుస్నాబాద్, మే 24, ప్రభాతవార్త : పట్టణంలోని 8,9,15వ వార్డులో నిర్వహిస్తున్న త్రిబుల్‌ఆర్(రెడ్యూస్,రియూస్,రీసైక్లింగ్) సెంటర్‌లను బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ త్రిబుల్ ఆర్ సెంటర్‌లలో ఇండ్లలో రోజుల తరబడి వాడకుండా ఉంటున్న వస్తువులు,పాత్రలు,పుస్తకాలు,బట్టల లాంటి వస్తూలను తీసుకుంటారని ప్రజలకు తెలిజేశారు.తీసుకున్న వస్తూలను రీసైక్లింగ్ చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ సుంకె రాజమల్లయ్య,కౌన్సిలర్లు వేణుయాదవ్,శ్రీనివాస్‌యాదవ్,మాజీ ఎంపిపి ఆకుల వెంకట్,ఇంచార్జ్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ శంకర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రవికుమార్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పైలేరియా బాధితులకు కిట్ల పంపిణీ

తొగుట, మే 24, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ప్రాథమిక అరోగ్య కేంద్రంలో పైలేరియా బాధితులకు పైలేరియా కిట్లను ఎంపిపి లతానరేందర్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం అందించారు. మండల పరిధిలోని 400 మంది పైలేరియా బాధితులకు కిట్లు అందించడం జరుగుతుందన్నారు. కిట్లలో మగ్గు, టవల,చేతి సంచి, సబ్బు అయింటె ్మంట్ ఉంటాయన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పైలేరియా బాధితులు పాల్గొన్నారు.

రుతు ప్రేమపై ప్రతి మహిళకు అవగాహన అవసరం : డిపివో

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డిపివో దేవకీదేవి

కొమురవెల్లి, మే 24, ప్రభాతవార్త : రుతు ప్రేమపై ప్రతి మహిళకు అవగాహన అవసరమని డిపివో దేవకీదేవి అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని మహిళలకు రుతు ప్రే

Main-IV(MDK):Main-IV(MDK).qxd 5/24/2023 9:58 PM Page 1

మహార్యాలీ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న లింగాయత్ బాధ్యులు

బెల్లాపూర్‌లో మహార్యాలీ పోస్టర్ ఆవిష్కరణ

మనూర్, మే 24, ప్రభాతవార్త: సమస్యల పరిష్కారం కోసం జూన్ 4వ తేదీన హైదరాబాద్‌లోని నాంపల్లిలోగల ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించే మహార్యాలీని జయప్రదం చేయాలంటూ వీరశైవ లింగాయత్ బాధ్యులు బుధవారం బెల్లాపూర్‌లో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. బెల్లాపూర్‌లో లింగాయత్ సమాజ్ బాధ్యులు గోడ పత్రికలను ఆవిష్కరించడంతో పాటు ప్రధాన కూడళ్లలో గోడపత్రికను అంటించారు. వీరశైవులను ఓబిసిగా ప్రకటించడం, ఢిల్లీలో నిర్మించిన కొత్త పార్లమెంట్ భవనానికి అనుభవ మండపం అని నామకరణం చేయడం, అందరివాడు మహాత్మా బసవేశ్వరుడి సూక్తులను దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కెజి నుంచి పిజి వరకు పాఠ్య పుస్తకాల్లో ప్రచురించడం, పేద లింగాయత్‌ల ఉన్నతికి ఆర్థిక సహకారంతో లింగాయత్ కార్పోరేషన్ ఏర్పాటు చేయడంలాంటి డిమాండ్‌లతో మహార్యాలీని నిర్వహిస్తున్నట్లు బాధ్యులు చెప్పారు. కార్యక్రమంలో బిరదర్ నగేష్, బసవరాజ్, మైపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఘనంగా సీతారాముల కళ్యాణోత్సవం

రామచంద్రాపురం, మే 24, ప్రభాతవార్త: శ్రీసీతారాముల నామస్మరణతో మంగళ వాయిద్యాల నడుమ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం బుధవారం వైభవంగా కొనసాగింది. జేష్టమాసం పునర్వసు నక్షత్రం సందర్భాన్ని పురస్కరించుకుని భెల్ ఎంఐజీ కాలనీలోగల రామాలయంలో సీతారాముల కళ్యాణవేడుకల్లో భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధురెడ్డి భర్త ఆదర్శ్‌రెడ్డితో కలిసి కళ్యాణంలో పాల్గొన్నారు. ఆలయంలో మూలమూర్తులకు పూజలు నిర్వహించి దేవాలయలోని కళ్యాణ మండపంలో ఉత్సవ విగ్రహాలకు వేదపండితులు మంత్రాలు ఉచ్చరిస్తుండగా సీతారాముల పరిణయం కనుల పండువగా కొనసాగింది. ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. దేవాలయ అధ్యక్షులు భీమ్‌రెడ్డి, కమిటి సభ్యులు శ్రీనివాస్, సత్యనారాయణ, వెంకట్‌రావు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

చెరుకు రైతుల సమస్యలు పరిష్కరిస్తాం

చెరుకు వంటను పరిశీలిస్తున్న మాగి చక్కర కర్మాగారం ఎండీ సరితరెడ్డి

మనూర్, మే 24, ప్రభాతవార్త: చెరుకు రైతుల సమస్యలను పరిష్కరిస్తామని మాగి చక్కర కర్మాగార ఎండి సరితరెడ్డి అన్నారు. బుధవారం బెల్లాపూర్ గ్రామంలో చెరుకు రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సరితరెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం మాదిరగాకాకుండా ఇప్పటినుంచి చెరుకును కర్మాగారానికి నెలరోజుల్లోనే రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులను క్రెడిట్ చేస్తామన్నారు. కర్మాగారం నుంచి వచ్చే ఎరువులు సమయానికి రావడంలేదని, చెరుకు నరికిన సమయానికి తీసుకోకపోతుండటంతో దిగుబడి తగ్గుతోందని రైతులు ఎండి దృష్టికి తీసుకరాగా స్పందించిన ఎండి సరితరెడ్డి ఇక నుంచి అలాంటి సమస్యలు ఉండవని రైతులకు భరోసా కల్పించారు. మాగి కర్మాగారానికి మనూర్ మండలం నుంచి 10 శాతం చెరుకు వస్తోందన్నారు. అధిక దిగుబడి సాధించేలా నూతన పద్ధతులను పాటించాలని ఆమె సూచించారు. అంతకుముందు రైతులు సాగు చేస్తున్న చెరుకు పంటలను సరితరెడ్డి రైతులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో కర్మాగారం జనరల్ మేనేజర్ వెంగల్‌రెడ్డి, అధ్యక్షులు శంకర్‌రావు, ఉపాధ్యక్షులు వేణుగోపాల్‌రావు, రైతులు ఉన్నారు.

మోడల్ స్కూల్‌లో 6వ తరగతి అడ్మిషన్లు ప్రారంభం

రామచంద్రాపురం, మే 24, ప్రభాతవార్త: మండలంలోని తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలిమెల తెలంగాణ మోడల్ స్కూల్‌లో 2023-23 విద్యాసంవత్సంలో 6వ తరగతిలో విద్యను అందుకునేందుకు అడ్మిషన్లు ప్రారంభం అయినట్లు ప్రిన్సిపాల్ ఎ.రాంప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 6వ తరగతిలో విద్యను ఆర్జించేందుకు ఎంపికైన విద్యార్థుల తల్లిదండ్రులు ఒరిజినల్ రికార్డ్ షీట్, టిసి, 5వ తగరతి బోనాఫయిడ్ సర్టిఫికెట్ల ఫోటోకాపీలు, కలు దృవీకరణ పత్రం, విద్యార్థి తల్లిదండ్రుల ఆదార్ కార్డు జిరాక్స్, ఆన్‌లైన్ అప్లికేషన్ ప్రింట్ అవుట్, తహసీల్దార్ జారీ చేసిన ఈడబ్లూఎస్ సర్టిఫికెట్ (8లక్షలవరకు వార్షిక ఆదాయం కలిగిన ఓసి విద్యార్థులు) పత్రాలను సమర్పించాలని సూచించారు. ఈ నెల 25 నుంచి 31 వరకు అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు ప్రిన్సిపాల్ రాం ప్రసాద్ వివరించారు.

రెవెన్యూ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

- తెలంగాణ రాష్ట్ర ట్రెస్సా అధ్యక్షుడు వంగ రవీందర్‌రెడ్డి

తహసీల్దార్‌తో మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర ట్రెస్సా ప్రతినిధులు

గుమ్మడిదల, మే 24, ప్రభాతవార్త: తహసీల్దార్ కార్యాలయానికి తెలంగాణ రాష్ట్ర ట్రెస్సా అధ్యక్షుడు వంగ రవీందర్‌రెడ్డి, సెక్రెటరీ గౌతమ్‌కుమార్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఉన్నత పదవులకోసం గురించి కులంకషంగా మాట్లాడి ఎలా ఇస్తారనేది దాని గురించి వివరంగా వివరించారు. రెవెన్యూ సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ కమలాకర్ రావు, శ్రీనివాస్‌రెడ్డి, ఇస్మైయిల్, వీఆర్‌ఏలు అన్నపూర్ణ, రమాదేవి, శివలక్ష్మీ, మహంకాళి, మహేష్, పాపారాయుడు, నాగేష్, సత్యనారాయణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ పిహెచ్‌సిలో జన ఆరోగ్య సమితి సమావేశం

న్యాల్‌కల్, మే 24, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం జన ఆరోగ్య సమితి కమిటీ సమావేశాన్ని ఏర్పాటుచేశారు. జన ఆరోగ్య సమితికై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన పద్ధతులపై సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యులు శ్వేత ప్రియ, సూపర్‌వైజర్ మార్త, బిఆర్‌ఎస్ నాయకులు మఠం శివుస్వామి, పడకంటి శ్రీశైలం, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

జన ఆరోగ్య సమితి కమిటీ సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి : ఎంపిపి

జహీరాబాద్(ముగుడంపల్లి), మే 24, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఎంపిపి అధ్యక్షులు ప్రియాంక గుండారెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిపి అధ్యక్షులు ప్రియాంకరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రియంకరెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు మండల సభ దృష్టికి తెచ్చిన సమస్యలను వెంటనే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాయిపల్లితండాలో కరెంటు సమస్యల మూలంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గ్రామానికి సింగ్‌ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్థంభాలను ఏర్పాటుచేయాలని సర్పంచ్ సూచించారు. గోపన్‌పల్లి గ్రామంలో దెబ్బతిన్న కానా బ్రిడ్జి స్థానంలో నూతన కానాను నిర్మించాలని కో-ఆప్షన్ సభ్యులు జమహర్‌ద్ పటేల్ పేర్కొన్నారు. ఉపాధి హామి పథకంలో చేపట్టిన పనులకు వెంటనే బిల్లులు విడుదల చేయాలని పలువురు సర్పంచ్‌లు తెలిపారు. పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సీతారాం మాట్లాడుతూ మన్నాపూర్, గోపన్‌పల్లి సబ్ సెంటర్‌లకు నూతనంగా వైద్యాధికారులు వచ్చారని పేర్కొన్నారు. ఎంపిడిఓ మహేశ్ మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్న దృష్ట్య విత్తనాలను సమాయానికి అందించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపర్చుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం తమ అదుపులో ఉంటుందని గుర్తు చేశారు కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు అరుణ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి ప్రియాంక రెడ్డి

ఆత్మ కమిటీ చైర్మన్‌గా గొర్రె వెంకట్‌రెడ్డి అర్హులు ఎలా అవుతారు ?

-ఆత్మ కమిటీ డైరెక్టర్ వంజరి కొండల్ సూటి ప్రశ్న

శివ్వంపేట, మే 24 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నియోజకవర్గాల్లో భాగంగా నర్సాపూర్ నియోజకవర్గం ఆత్మకమిటీ చైర్మన్‌గా గుండ్లపల్లి గ్రామానికి చెందిన గొర్రె వెంకట్‌రెడ్డి నియామకం చెల్లదని, ఇప్పటికీ ప్రమాణ స్వీకారం చేయలేదని, అతన్ని చైర్మన్‌గా రద్దు చేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ముఖ్య అనుచరుడు, బీఆర్‌ఎస్ సీనియర్ నేత, ఆత్మ కమిటీ డైరెక్టర్ వంజరి కొండల్ బుధవారం శివ్వంపేటలో విలేకరులతో మాట్లాడుతూ స్పష్టం చేశారు. రాజకీయాలను అడ్డుపెట్టుకొని చైర్మన్‌గా చలామణి అవుతూ వేదికలపై కూర్చోపెట్టడం సమంజసం కాదన్నారు. అతనికి చైర్మన్‌గా అర్హత లేదని ఆయన ఆరోపించారు. వివిధ పార్టీలలో నాయకుడిగా పేరు చెప్పుకుంటూ కాలం గడుపుతున్న ఘనత గొర్రె వెంకట్‌రెడ్డికి చెల్లిందన్నారు. నేను అను వంజరి కొండల్‌గా ఎమ్మెల్యేతో పాటు పార్టీ అధిష్టానం వద్ద మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నానని, ఇలాంటి ఆపద్ధర్మ వ్యక్తులను చైర్మన్‌గా చేయడం వల్ల రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. అన్ని మండలాల్లో ఎటువంటి వేదికలపై గొర్రె వెంకట్‌రెడ్డిని ఆహ్వానించవద్దని ఆయన స్పష్టం చేశారు.

ఉపాధి హామీతో ప్రజలకు మేలు

నర్సరీలో మొక్కలను పరిశీలిస్తున్న జిల్లా అంబుడ్స్‌మెన్ ప్రభాకర్

పెద్దశంకరంపేట, మే 24 ప్రభాతవార్త: ఉపాధి హామీ పనులతో ప్రజలకు మేలు జరుగుతుందని జిల్లా అంబుడ్స్‌మెన్ ప్రభాకర్ అన్నారు. బుధవారం పెద్దశంకరంపేటతో పాటు మండల పరిధిలోని మల్కాపూర్, శివాయిపల్లి, మాచ్చెట్‌పల్లి తదితర గ్రామాల్లో ఉపాధి హామీ పనులతో పాటు ఉపాధి హామీ నిధులతో చేపట్టిన పనులను పరిశీలించారు. కూలీలు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఉపాధి హామీ కూలీ డబ్బులను వెంట వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించాలని, నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సుధాకర్, ఆయా గ్రామాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

నాగల్‌గిద్ద, మే 24, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రతి గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని నారాయణఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఉట్పల్లి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులను భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో ఏ గ్రామాల్లోనూ అభివృద్ధి మచ్చుకైనా కానవచ్చేది కాదని, బిఆర్‌ఎస్ హయాంలో రాష్ట్రంలోని ప్రతి గ్రామం అభివృద్ధి పనులతో దూసుపోతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగారెడ్డి, బిఆర్‌ఎస్ మండల నాయకులు సంజీవ్ యాదవ్, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

గన్ని బ్యాగుల కొరతతో రోడ్డెక్కిన రైతులు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : గన్నిబ్యాగుల కొరతతో పత్తి మార్కెట్ యార్డులోని కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతులు ఆగహించి బుధవారం కరీంనగర్ హైదరాబాద్ రోడ్డు ఆందోళనకు దిగారు. రైతులు రోడ్డుపై బైటాయించడంతో ట్రాఫిక్ అంతరాయం కలిగింది. ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గన్ని బ్యాగులు తెప్పించి వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు రైతుల వద్దకు చేరుకుని గన్ని బ్యాగులు తెప్పించి ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని నచ్చచెప్ప్ అందోళన శాంతింపజేశారు.

కరీంనగర్-హైదారాబాద్ రహదారిపై అందోళన చేస్తున్న రైతులు

రైతులకు జీలుగ విత్తనాలను అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

రైతు సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం : ఎమ్మెల్యే

పెద్దశకంరంపేట, మే24 ప్రభాతవార్త: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం పెద్దశంకరంపేటలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో పచ్చి రొట్టె జీలుగు విత్తనాలను 65 శాతం సబ్సిడీపై రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ పచ్చిరొట్టె జీలుగను సాగుచేయడం వల్ల భూసారం కాపాడుకోవచ్చన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, జెడ్పీటీసీ విజయరామరాజు, మండల రైతుబంధు అధ్యక్షులు సురేష్‌గౌడ్, వ్యవసాయ అధికారి రాజేష్‌కుమార్, స్వాతి, మమత తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డిఓ రమేష్‌బాబు బదిలీ

జహీరాబాద్, మే 24, ప్రభాతవార్త: జహీరాబాద్ డివిజన్ ఆర్‌డిఓ రమష్ బాబు బదిలీ అయ్యారు. రమేష్‌బాబును జహీరాబాద్ నుంచి బదిలీ చేస్తూ రాష్ట్ర రెవిన్యూ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీచేశారు. రమేష్ బాబును సిద్దిపేట ఆర్‌డిఓగా బదిలీ చేశారు. సూర్యపేట జిల్లా హుజూర్‌నగర్ ఆర్‌డిఓగా విధులు నిర్వహిస్తున్న కె వెంకటరెడ్డిని జహీరాబాద్‌కు బదిలీ చేశారు. జహీరాబాద్ ఆర్‌డిఓగా రమేష్ బాబు గత మూడు సంవత్సరాలుగా విధులు నిర్వహించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని దీర్ఘకాలంగా పనిచేసిన అధికారులను బదిలీ చేయాలని ఎన్నికల కమీషనన ఆదేశాల మేరకు జహీరాబాద్ నుంచి రమేష్‌బాబును బదిలీ చేసినట్లు తెలుస్తోంది.

ఆపదలో ఉన్నవారిని తప్పకుండా ఆదుకుంటా

- జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త

శివ్వంపేట, మే 24 ప్రభాతవార్త: మండలంలోని ఏ గ్రామంలోనైనా అన్ని తానై కుల మతాలకు అతీతంగా రాజకీయాలను దూరంగా పెట్టి ఆపదలో ఉన్న వారిని తప్పకుండా ఆదుకుంటానని జిల్లా పరిషత్ ప్రణాళిక సంఘం సభ్యులు, స్థానిక జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త అన్నారు. బుధవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. అనేక సంవత్సరాలుగా తన కష్టార్జితంతో సంపాదించిన ఆస్తుల్లో భాగంగా ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయాల కోసమే ఖర్చు చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాత్రంభవళ్లు ప్రజలు తన దగ్గరకు వచ్చినా కాదనకుండా తోచినంత విధంగా వెంటనే స్పందించి సహాయం అందజేస్తున్నానని ఆయనన్నారు. అదే తనకు దేవుళ్లు అందించిన సంకల్పంగా భావిస్తున్నట్లు మహేష్‌గుప్త అంటున్నారు. ఎవరనో కాదనకుండా ప్రతి రోజు గ్రామాలకు వెళ్తూ ఆర్థిక సహాయాలు అందిస్తున్నానని ఆయన అన్నారు. ప్రజలందరూ తన వెంట ఉన్నారనే భావన తనలో ఉందని, వారు కూడా మహేష్‌గుప్తను వారి గుండెల్లో దాచుకుంటున్నారనే విషయం ప్రతి రోజు తనకు ఆలోచన వస్తుందన్నారు. బుధవారం మండల కేంద్రంలో నివాసముంటున్న నాను తండాకు చెందిన బుచ్చానాయక్‌కు 5 వేల రూపాలయ ఆర్థిక సహాయం అందజేశారు. అకాల వర్షానికి ఇళ్లు కోల్పోయిన సిత్య తండాకు చెందిన చందునాయక్ ఇంటికి వెళ్లి 5 వేల రూపాలయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట ఉప సర్పంచి ధనవాత్ కిషన్ నాయక్, గ్రామ కమిటీ సభ్యులు మోహన్ నాయక్, సురేష్ నాయక్, ఖదీర్, తండా ఆవసులు తదితరులు ఉన్నారు. అదేవిధంగా జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్త పెద్దగొట్టిముక్కుల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ యువ కార్యకర్త ఉదయ్ కుమార్, చందనల యువ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివ్వంపేట సర్పంచి శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి ఆర్. పద్మవెంకటేష్, ఉప సర్పచుల ఫోరం అధ్యక్షులు ఎం. నవీన్, వార్డు సభ్యులు వంజరి కొండల్, పోచాగౌడ్, నాయకులు ముద్దగళ్ల రాజు, ఖదీర్, షేక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందించిన ఎమ్మెల్యే

కంగ్టి, మే 24, ప్రభాతవార్త: బిఆర్‌ఎస్ పార్టీలో క్రీయాశీలక సభ్యత్వ గల వ్యక్తి మృతి చెందడటంతో నారాయణఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి నామినికి 2లక్షల చెక్కును అందచేశారు. మండలంలోని రామ్‌తీర్థం గ్రామానికి చెందిన గ్రామ ఉప సర్పంచ్ బి జ్ఞానేశ్వర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. జ్ఞానేశ్వర్‌కు బిఆర్‌ఎస్‌లో సభ్యత్వం ఉండటంతో పార్టీ నుంచి 2 లక్షల రూపాయల భీమా చెక్కును ఎమ్మెల్యే అందచేశారు. కార్యక్రమంలో బోర్గి సర్పంచ్ గజనంద, సంజీవ్, రామతీర్థం సర్పంచ్ శరణప్ప, నాకులు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐ రామకృష్ణరెడ్డి

గంజాయి సాగు చేస్తే చర్యలు తప్పవు : సిఐ

మనూర్, మే 24, ప్రభాతవార్త: రైతులు తాము పండిస్తున్న పంట్లో అంతర్ పంటగా గంజాయిని సాగుచేస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ రామకృష్ణరెడ్డి హెచ్చరించారు. బుధవారం మనూర్‌లోని పోలీసు ఠాణాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ లక్ష్మణ్‌తో కలిసి మాట్లాడుతూ జూన్ మాసంలో రైతులు పంటల సాగు సమయంలో అక్రమంగా గంజాయి సాగుచేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సూచించారు. గంజాయి సాగు చేసిన రైతులకు ప్రభుత్వం నుంచి అందే సంక్షేమ పథకాలు ఆపేడయం జరుగుతుందని గుర్తు చేశారు. కౌలు తీసుకున్న రైతులు తమ భూమిలో ఏం పంటలను సాగు చేస్తున్నారో తెలుసుకోవాల్సిన అవసరం రైతులపై ఉందని గుర్తు చేశారు. గంజాయిని సాగు చేసే రైతుల వివరాలను పోలీసు ఠాణాకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా పెడతామని సూచించారు.

ఆర్‌ఆర్‌ఆర్ క్యాంప్ ప్రారంభం

మహిళా సమాఖ్యభవనంలో ఆర్‌ఆర్‌ఆర్‌క్యాంప్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

రామచంద్రాపురం, మే 24, ప్రభాతవార్త: మండలంలోని తెల్లాపూర్ మహిళా సమాఖ్య భవనంలో బుధవారం రెడ్యూస్ రీయూజ్ రీసైకిల్ (ఆర్‌ఆర్‌ఆర్) క్యాంప్‌ను మున్సిపాలిటీ వైస్‌చైర్మన్ రాములుగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాములుగౌడ్ మాట్లాడుతూ మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ పెహర్‌లో భాగంగా ఈ నెల 20వ తేదీన పట్టణంలోని 17 వార్డులలో ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. జూన్ 5వ తేదీ వరకు క్యాంప్‌లు కొనసాగుతాయని, అందుకు వార్డుకు సంబంధించిన వార్డు అధికారి,ఆర్‌పిలు బాధ్యత వహిస్తారన్నారు. తమ ఇండ్లలో ఉన్న పాత సామాన్లు బట్టలు, పుస్తకాలు, సీసాలు, కాగితాలు తదితర వస్తువులను ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరరకు ఇంటి వద్దకు వచ్చే ఆర్‌ఆర్‌ఆర్ సిబ్బందికి అందిచాలని, రోడ్లపై వృదాగా పారేయకూడదన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పట్లోళ్ల రవీందర్‌రెడిన, ఒగ్గు సుచరిత కొమురయ్య, శ్రీశైలం యాదవ్, కో-ఆప్షన్ సభ్యులు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అసెస్టెంట్ ప్రొఫెసర్ల నియామకం పట్ల హర్షం

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్న చింత ప్రభాకర్

సంగారెడ్డి మున్సిపాలిటి మే 24,ప్రభాతవార్త: సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ అసుపత్రిలో 37మంది అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల నియామకం పట్ల రాష్ట్ర చేనేత అబివృద్ధి సంస్థ చైర్మేన్ చింతా ప్రభాకర్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. నూతన నియామకాలకు కృషి చేసిన ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు, మంత్రి హరీష్‌రావులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీష్‌రావుల నిర్ణయంతో జిల్లాలోని ప్రజలకు మరిన్ని మైరుగైన వైద్య సేవలు లభిస్తాయని అన్నారు. హైదరాబాద్‌లో మంత్రి హరీష్‌రావు నూతన అసిస్టెంట్ ప్రొఫెసర్‌లకు నియామక పత్రాలు అందజేశారని గుర్తు చేశారు. సంగారెడ్డి జిల్లాపై ప్రత్యేక శ్రద్ధతో కృషిచేస్తున్న సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావులకు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర చేనేత అబివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ చెప్పారు.

గౌడ కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తా

-గౌడ సంఘం మండల అధ్యక్షుడు రవీందర్‌గౌడ్

శివ్వంపేట, మే 24 ప్రభాతవార్త: మండలంలోని గౌడ ఆర్థికాభివృద్ధి కోసం కృషి చేస్తానని గౌడ సంఘం మండల అధ్యక్షుడు కొడకంచి రవీందర్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవిని అప్పజెప్పడం పట్ల వమ్ము చేయకుండా అందరి సహకారంతో సంఘం అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. గీతాకార్మికుల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం కృత నిశ్వయంతో పని చేస్తుందని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం కూడా పూర్తి న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అన్ని వర్గాలతో పాటు గౌడ కుల వర్గం కూడా రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. తనను నియమించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు రవీందర్‌గౌడ్ తెలిపారు. గౌడ సంఘం మండలశాఖ అధ్యక్షులుగా ఎన్నికైన కె.రవీందర్‌గౌడ్‌ను శివ్వంపేట మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, మాజీ సర్పంచి పులి మామిడి ప్రవంతి నవీన్‌కుమార్‌గుప్త, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ముఖ్య అనుచరులు కొడకంచి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు జంగం విజయ వెంకటేష్, నాయకులు వారాల గణేష్, ఇసారపు శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ సభ్యులు గోవింద్ నాయక్, కమలయ్యగారి వెంకటేష్, ఈశ్వర్ నాయక్, ఇసారపు రాజుగౌడ్, దానబోయిన కృష్ణ, ఇసుగారి నర్సింలు, ఇసుగారి అరుణ్, వజ్జ నాగేష్ ఉన్నారు.

రవీందర్‌గౌడ్‌ను సన్మానిస్తున్న ఎంపిపి హరికృష్ణ, నవీన్‌గుప్త

ఘనంగా రేణుకా ఎల్లమ్మదేవి జమదగ్నిల కళ్యాణం

నర్సాపూర్, మే 24, ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీరేణుకా ఎల్లమ్మ దేవి ఆలయ 12వ వార్షికోత్సవ ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలు గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. వార్షికోత్సవాలకు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీతారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని గౌడ సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు. శ్రీరేణుక ఎల్లమ్మదేవిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భం